శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 23 జూలై 2022



జనసేనతో నా ప్రయాణం ...

"జనసేనతో నా ప్రయాణం" ప్రధాన ధ్యేయం ఏమిటంటే ఎంతో కాలంగా శ్రమిస్తున్న జనసైనికులు, వీరమహిళలు, నాయకులు, టెక్నికల్ టీం, ఎన్నారై టీమ్స్, జనసేనతో వారి వారి ప్రయాణాలు, జనసేనుడితో అనుబంధం, సమాజం పట్ల వారి ఆలోచనలు, జనసేనని నిలబెట్టేందుకు వారి కృషి, జనసేనకి వారి తోడ్పాటు వారి మాటల్లో వివరించే చక్కని వేదిక!... మా ఈ శతఘ్నిన్యూస్ జనసేనతో నా ప్రయాణం.!

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు అనుగుణంగా అనునిత్యం ప్రజలలో ఉంటూ... ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ప్రజలకోసం అనునిత్యం పోరాటం చేస్తూ జనసేన సిద్ధాంతాలను ప్రజలలోకి బలంగా తీసుకెళ్ళేందుకు అహర్నిశలు నిర్విరామంగా కృషిచేస్తున్నటువంటి పెడన జనసేన నాయకులు **"ఎస్.వి.బాబు సమ్మెట"** గారితో ఈనాటి **"జనసేనతో నా ప్రయాణం"**. జనసేనతో నా ప్రయాణం అనే శీర్షిక ద్వారా జనసేనతో ఆయన ప్రయాణం ఎప్పుడు మొదలయింది, ఎలా మొదలయింది అనే విషయాలు మనతో పంచుకోబోతున్నారు...

శతఘ్నిన్యూస్: అసలు మీరు రాజకీయాలలోకి రావడనికి గల కారణాలు..? రాజకీయాలలో మీకు స్ఫూర్తి ఎవరు?

ఎస్.వి.బాబు: శతఘ్నిన్యూస్ పాఠకులకు నమస్కారం...

ఈ పత్రిక ద్వారా నా మనోగతాన్ని పెడన నియోజవర్గ సమస్యలను ఈ రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తున్న శతఘ్నిన్యూస్ యాజమాన్యానికి నా కృతజ్ఞతలు.

కృష్ణాజిల్లా, పెడన మండలం, బల్లిపర్రు గ్రామంలో ఓ సామాన్య నిరుపేద కుటుంబం మాది. మా తల్లిదండ్రులు పూజ్యనీయులు సమ్మెట నాగేశ్వరరావు గారు, శేషారత్నం, ఇద్దరు చెల్లెళ్ళు. మా నాన్నగారు వ్యవసాయ కూలీ, అమ్మకు ఇల్లే లోకం. నేను మచిలీపట్నం హిందూ కాలేజీ విద్యార్థిని. గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాను. మా తాత, మామలు జై ఆంధ్ర ఉద్యమంలో పాల్గొని పోరాటం చేశారన్న విషయం నాకు ఎంతో స్ఫూర్తినిస్తుంది.

శతఘ్నిన్యూస్: జనసేనతో మీ ప్రయాణం ఎలా ప్రారంభమయ్యింది?

ఎస్.వి.బాబు: సాంప్రదాయ, వారసత్వ రాజకీయాలకు భిన్నంగా మార్పు కోసం, ప్రశ్నించే ఓ సరికొత్త పార్టీగా జనసేన పార్టీ ఆవిర్భవించింది. సామాన్య యువతీ యువకులను రాజకీయ నాయకులుగా తీర్చిదిద్ది తద్వారా సమాజంలో రాజకీయంగా పెనుమార్పులు తేవాలన్న ముఖ్య ఉద్దేశంతో పవన్ కళ్యాణ్ గారి స్థాపించిన జనసేన పార్టీ నన్ను ఆకర్షించింది. ఎన్నికల్లో కేవలం సంపన్న వర్గాలు, వారసులు మాత్రమే పోటీ చేస్తున్న తరుణంలో జీరో బడ్జెట్ పాలిటిక్స్ అంటూ శ్రీ పవన్ కళ్యాణ్ గారు అతి సామాన్యులకు సైతం ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి ఎన్నికల బరిలో నిలవడం చూసి నేను జనసేన వైపు అడుగులు వేశాను. ఎలాంటి రాజకీయ నేపథ్యము లేని అతి సామాన్యమైన కుటుంబంలో పుట్టిన నేను జనసేన పార్టీలో ఓ నాయకుడిగా ఎదిగాను.



శతఘ్నిన్యూస్: అసలు మీరు రాజకీయాలలోకి రావడనికి గల కారణాలు..? రాజకీయాలలో మీకు స్ఫూర్తి ఎవరు?

ఎస్.వి.బాబు: నేను రాజకీయాల్లోకి రావడానికి ముఖ్య కారణం మా నియోజకవర్గ పరిస్థితులు. మూడు దశాబ్దాలకు ముందు ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో ప్రస్తుతం కూడా అదే పరిస్థితిలు ఉన్నాయి. నియోజకవర్గం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు. నేను విద్యార్థి దశలో ఉన్న పరిస్థితులే ఇప్పుడు కూడా ఉన్నాయి. అనేకమంది ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు కానీ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు. అన్నీ ఉన్న అల్లుడి నోట్లో శని అన్నట్టు. నియోజకవర్గ అభివృద్ధికి కావలసిన అన్ని వనరులు ఉన్నప్పటికీ సరైన నాయకత్వం లేక, వచ్చిన ప్రతి నాయకుడు నియోజకవర్గాన్ని దోచుకోవడం తప్ప, అభివృద్ధిపై ఎలాంటి దృష్టి పెట్టకపోవడం వల్ల నియోజవర్గం ఎలాంటి అభివృద్ధి చెందలేదు. సుదూర సముద్ర తీర ప్రాంతం ఉన్నప్పటికీ సరైన ప్రణాళిక లేకపోవడం వల్ల అభివృద్ధి చెందలేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. మౌళిక వసతుల కల్పనలో మా నియోజకవర్గం రాష్ట్రంలోనే అత్యంత అద్వాన స్థితిలో ఉంది. నియోజకవర్గంలో ఏ గ్రామానికి కూడా సరైన తాగునీరు లేదు. రహదారులు లేవు.

పెడన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలంటే, స్థానిక సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తి కావాలి. అభివృద్ధి కోసం నిస్వార్థంగా కష్టపడే ఎమ్మెల్యే రావాలి. ప్రజల అవసరాలను, ఆకాంక్షను తెలుసుకుని పనిచేసే నిస్వార్థ రాజకీయ నాయకుడు కావాలి. అది నేనే ఎందుకు కాకూడదు అని ఆలోచన నన్ను రాజకీయాల వైపు నడిచేలా చేసింది. నా రాజకీయ గురువు పవన్ కళ్యాణ్ గారు. ఈ రాష్ట్రం పట్ల, రాష్ట్ర ప్రజల పట్ల ఆయనకున్న కమిట్మెంట్, కళ్యాణ్ గారి చిత్తశుద్ధి నాకు బాగా నచ్చాయి. రెండు చోట్ల ఓడిపోయినా కూడా బలంగా ప్రజల వైపు నిలబడి పోరాడుతున్న పవన్ కళ్యాణ్ గారి నాయకత్వం నాకు స్ఫూర్తిదాయకం. ప్రజాధనాన్ని దోచుకుంటున్న నేటి రాజకీయ వ్యవస్థలో తన కష్టార్జితాన్ని ప్రజలకు ఉదారంగా ఇస్తున్న పవన్ కళ్యాణ్ గారి నాయకత్వం నాకు ఎంతో స్ఫూర్తినిచ్చింది.

కొనసాగింపు తదుపరి పేజీలో...

SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 23 జూలై 2022



శతఘ్ని న్యూస్: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలో మీకు నచ్చిన అంశాలేమిటి?

ఎస్.వి.బాబు: నేటితరం రాజకీయ నాయకులకు భిన్నంగా సరికొత్త ఆలోచనలతో కూడుకున్న పరిపూర్ణ నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు. రాజకీయమంటే దోచుకోవడం, దాచుకోవడం అనుకునే నాయకులకు భిన్నంగా, రాజకీయమంటే ప్రజలకు సేవ చేయటం అని నిరూపిస్తున్నారు పవన్ కళ్యాణ్ గారు. నాయకుడంటే పాలకుడు కాదు, ప్రజాసేవకుడు అని నిరూపించిన పవన్ కళ్యాణ్ గారి నాయకత్వం నాకు ఎంతో ఇష్టం. మాటల్లో నిజాయితీ, చేతల్లో చిత్తశుద్ధి, దృఢ సంకల్పం, నిష్కల్మషమైన మనస్తత్వం, స్పందించే హృదయం, ప్రజాకర్షణ వంటి లక్షణాలు కలిగిన సద్గుణ మూర్తి పవన్ కళ్యాణ్ గారు. అటువంటి వ్యక్తి నాయకత్వంలో పనిచేయటం ఎవరికైనా గర్వంగా ఉంటుంది.

శతఘ్ని న్యూస్: జనసేన సిద్ధాంతాలపై మీ అభిప్రాయం?

ఎస్.వి.బాబు: మార్పు కోసం ఉదయించిన ఆశాకిరణం జనసేన పార్టీ. అధికారమే పరమావధిగా సిద్ధాంతాలకు తిలోదకాలిస్తూ, స్వార్థపర రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్న రాజకీయ పార్టీలకు భిన్నంగా సమసమాజ స్థాపన కోసం, నీతివంతమైన రాజకీయాల కోసం, బడుగు బలహీన వర్గాలను రాజ్యాధికారానికి చేరువ చేయడం కోసం, సమాజాన్ని పట్టిపీడిస్తున్న కుల వ్యవస్థను సమూలంగా నిర్మూలించడం జనసేన పార్టీ సిద్ధాంతాల ముఖ్య ఉద్దేశం. కులాలను కలిపే రాజకీయ వ్యవస్థను నిర్మించాలనేది జనసేన పార్టీ మూల సిద్ధాంతం.

శతఘ్ని న్యూస్: పెడన నియోజకవర్గంలో జనసేనకు ప్రజలలో స్పందన ఎలా ఉంది?

ఎస్.వి.బాబు: పెడన నియోజకవర్గ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుంది జనసేన పార్టీ. నియోజకవర్గంలో ప్రతి సమస్యపై స్పందించేది జనసేన పార్టీనే. ప్రజల తరపున ప్రజాక్షేత్రంలో నిలబడి పోరాడుతుంది జనసేన పార్టీనే. అధికార పార్టీ అక్రమాలను ఎండగడుతున్నది జనసేన పార్టీనే. నియోజవర్గంలో అసలైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న జనసేన పార్టీకి ప్రజల్లో అనూహ్య స్పందన ఉంది. సమస్యలపై జనసేన పార్టీ స్పందిస్తే ఆ సమస్యకు పరిష్కారం అవుతుందనే గట్టి నమ్మకం నియోజకవర్గ ప్రజల్లో ఉంది.

శతఘ్ని న్యూస్: జనసేన తరపున మీరు చేసినటువంటి కొన్ని కార్యక్రమాలను తెలుపగలరు?

ఎస్.వి.బాబు: పెడన నియోజకవర్గంలో ప్రజల గొంతుగా జనసేన పార్టీ ప్రతి సమస్యను ప్రశ్నిస్తుంది. ప్రజా సమస్యలపై అనేక ఉద్యమ కార్యక్రమాలు చేపట్టింది జనసేన పార్టీ. నివార్ తుఫాను వల్ల నియోజకవర్గంలో అపారమైన పంట నష్టం జరిగింది. ఆ సమయంలో రైతులకు అండగా నిలిచింది జనసేన పార్టీనే. మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు కూడా నియోజకవర్గంలో పర్యటించడం జరిగింది. వ్యవసాయ రంగం తర్వాత ఎక్కువ మంది ఆధారపడి జీవిస్తున్న చేనేత పరిశ్రమ ఈరోజు అనేక సమస్యలతో సతమతం అవుతుంది. చేనేత కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడేది జనసేన పార్టీనే. నియోజకవర్గంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సమస్యలపై జనసేన పార్టీ అలుపెరగని పోరాటం చేస్తుంది. నియోజకవర్గంలోని రహదారులు మరియు త్రాగునీటి సమస్యపై అనేక కార్యక్రమాలు చేశాం. రైతుల సమస్యలపై, సాగునీటి సమస్యపై, ధాన్యం కొనుగోలు, గిట్టుబాటు ధరలపై నిరంతరం రైతు పక్షాన పోరాడేది జనసేన పార్టీనే.

శతఘ్ని న్యూస్: జనసైనికులు ఏ విధంగా సహకరిస్తారు మీరు జనసైనికులకు ఏ విధమైన సహాయ సహకారాలు అందిస్తారు?

ఎస్.వి.బాబు: నియోజకవర్గంలో రియల్ హీరోస్ మా జనసైనికులు. ప్రతి సమస్యపై వారు స్పందించే విధానం అద్భుతంగా ఉంటుంది. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు, సమస్య వచ్చినప్పుడు సహాయం చేయటంలో ముందుండేది జనసైనికులే. మా జనసైనికుల సహాయ సహకారాలు నాకు మెండుగా ఉంటాయి. ప్రతి కార్యక్రమం వారి సహకారంతోనే ముందుకు తీసుకెళ్తుంటాను. పెడన నియోజకవర్గంలో ఏ జనసైనికుడికి ఎలాంటి సమస్య వచ్చిన నేను అండగా నిలబడతాను.

శతఘ్ని న్యూస్: జనసేనాని తలపెట్టినటువంటి కౌలురైతు భరోసా యాత్ర గురించి మీ అభిప్రాయం చెప్పండి?

ఎస్.వి.బాబు: జనసేనాని తలపెట్టినటువంటి కౌలురైతు భరోసా యాత్ర ఓ చక్కటి కార్యక్రమం. ఈ కార్యక్రమం ద్వారా 3000 మంది కౌలు రైతులకు, తన కష్టార్జితాన్ని 30 కోట్ల రూపాయలను పవన్ కళ్యాణ్ గారు ఆర్థిక సహాయం చేయనున్నారు. ఆత్మహత్య చేసుకున్న ప్రతి కౌలు రైతు కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థికం చేయనున్నారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు నిజమైన రైతు పక్షపాతి. రైతు కష్టనష్టాలను గుర్తెరిగిన మహా నాయకుడు పవన్ కళ్యాణ్. అధికారంలో లేకుండా ఇంతటి గొప్ప సహాయం చేస్తున్న పవన్ కళ్యాణ్ గారు రేపు అధికారాన్ని చేపడితే రైతులకు మరింత సహాయం చేస్తారని ప్రజలు అనుకుంటున్నారు. రైతు భరోసా యాత్ర ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో ఓ మైలురాయి.

కొనసాగింపు తదుపరి పేజీలో...

SRI TV
శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శనివారం, 23 జూలై 2022

శతఘ్ని న్యూస్: దేశంలోనే ఏ పార్టీ కూడా చేయనటువంటి క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమం పై మీ అభిప్రాయం?

ఎస్.వి.బాబు: దేశంలో అన్ని రాజకీయ పార్టీలు కార్యకర్తలు అంటే జెండాలు మోసే కూలీలుగానే భావిస్తారు. కానీ పవన్ కళ్యాణ్ గారు జనసేన కార్యకర్తలను తమ కుటుంబ సభ్యులలా ఆదరిస్తారు. తమ కార్యకర్తలకు ఏదైనా ఆపద వస్తే ఆదుకునే విధంగా క్రియాశీల సభ్యత్వం ద్వారా జనసైనికులకు భీమా సౌకర్యాలు కల్పించడం, జనసైనికుల రక్షణ పట్ల పవన్ కళ్యాణ్ గారికున్న ముందు చూపును తెలియజేస్తుంది. క్రియాశీల సభ్యత్వ నమోదు ఓ చక్కటి కార్యక్రమం.

శతఘ్ని న్యూస్: మీ భవిష్యత్ కార్యాచరణ ఎలా ఉండబోతుంది?

ఎస్.వి.బాబు: 2024లో పెడన నియోజకవర్గంలో జనసేన పార్టీని విజయం వైపుకు నడిపించేలా భవిష్యత్ కార్యాచరణ రూపొందించాం. ప్రతి ప్రజా సమస్యను ప్రస్తావించు ప్రజలతో మమేకమై పోరాటాలు చేస్తాం. జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరిస్తాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నీతివంతమైన నాయకత్వం కలిగిన పవన్ కళ్యాణ్ గారి అవసరాన్ని తెలియజేస్తాం. ప్రజా మద్దతును కూడగట్టడం ద్వారా 2024 లో పెడన నియోజకవర్గంలో జనసేన జెండా రెపరెపలాడే విధంగా అహర్నిశలు కృషి చేస్తాను.

శతఘ్ని న్యూస్: మీరు చేసే కార్యక్రమాలకు పార్టీ అధిష్ఠానం ఏవిధంగా సహకరిస్తుంది?

ఎస్.వి.బాబు: మేము చేపట్టిన ప్రతి కార్యక్రమానికి జనసేన పార్టీ అధిష్టానం అండదండలు సంపూర్ణంగా ఉంటాయి. పార్టీ పెద్దలు ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు ఇస్తూ ఉంటారు. మీతో మేమున్నాము ధైర్యంగా ప్రజల్లోకి వెళ్ళండి అంటూ భరోసా ఇస్తుంటారు.

శతఘ్ని న్యూస్: జనవాణి కార్యక్రమం ద్వారా ప్రజలకు ఎంతవరకు మేలు జరుగుతుందని అభిప్రాయపడుతున్నారు?

ఎస్.వి.బాబు: ప్రజా సమస్యలను పరిష్కరించవలసిన ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరితో వ్యవహరించడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గడపగడపకు వైసిపి ప్రభుత్వం కార్యక్రమాని ప్రజలు ఎదురు తిరగడంతో, దాన్ని బస్సుయాత్రగా మార్చి చేతులు దులుపుకుంది వైసీపీ ప్రభుత్వం. సాక్షాత్ ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు అందుబాటులో లేని పరిస్థితి, ప్రజలకే కాదు తన సహచర మంత్రులకు, ఎమ్మెల్యేలకు కూడా ముఖ్యమంత్రి గారి అపాయింట్మెంట్ దొరికిన పరిస్థితి. ఈ పరిస్థితులను గమనించిన పవన్ కళ్యాణ్ గారు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి తద్వారా ఈ ప్రభుత్వానికి, అధికారులకు తెలియజేయాలనే ముఖ్య ఉద్దేశంతో జనవాణిని ప్రారంభించడం జరిగింది. ప్రజల నుండి జనవాణి కార్యక్రమానికి విశేష స్పందన వచ్చింది. ప్రజలు పవన్ కళ్యాణ్ గారికి సమస్యలను వివరిస్తే తమ సమస్యలకు పరిష్కార మార్గం దొరుకుతుందని విశ్వసిస్తున్నారు. జనవాణి ద్వారా అనేక సమస్యను పవన్ కళ్యాణ్ గారు అడ్రస్ చేయడం జరిగింది. తద్వారా ప్రజలకు వైసిపి ప్రభుత్వం యొక్క చేతకాని పాలన అన్ని విధాలుగా అర్థమైనది. జనవాణి ప్రజా చైతన్యానికి ఎంతో ఉపయోగపడింది. ప్రజలలో ప్రశ్నించేతత్వం పెరగడం వల్ల మంచి పరిపాలన దారితీస్తుంది.

శతఘ్ని న్యూస్: అక్టోబర్ నుండి పవన్ కళ్యాణ్ యాత్ర ప్రారంభం కాబోతుంది దాని ప్రభావం ఎలా ఉండబోతోందని మీ అభిప్రాయం?

ఎస్.వి.బాబు: అక్టోబర్ తర్వాత ఆంధ్రప్రదేశ్ రాజకీయాల ముఖచిత్రం మారిపోనుంది. పవన్ కళ్యాణ్ గారి యాత్ర చేస్తే అది ప్రభంజనం అవుతుంది. నిరాశ, నిస్పృహలతో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రజలకు పవన్ కళ్యాణ్ గారు చేపట్టబోయే యాత్ర కొత్త ఆశలను, సరికొత్త ఆకాంక్షలను నెరవేర్చే సంజీవనిగా మారుతుంది. జనసేన క్యాడర్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతుంది అనటంలో ఎలాంటి సందేహం లేదు.

శతఘ్ని న్యూస్: జనసేనకు మీడియా సపోర్ట్ లేదు? మీడియా సపోర్ట్ లేకపోయినా మీరు గ్రామ స్థాయి వరకు వెళ్ళగలుగుతున్నారా?

ఎస్.వి.బాబు: ప్రజాస్వామ్యానికి మూల స్తంభం మీడియా రంగం. దురదృష్టవశాత్తు కొన్ని మీడియాలు కొన్ని కొన్ని రాజకీయ పార్టీలకు కొమ్ము కాస్తూ నిజమైన జర్నలిజానికి శరాఘాతాలుగా మారాయి. నిజం చెప్పాలంటే జనసేన పార్టీకి మీడియా సపోర్ట్ తక్కువేనని చెప్పాలి. కానీ ప్రస్తుత ఆధునిక డిజిటల్ యుగంలో సోషల్ మీడియా బలమైన పాత్ర పోషించడం వలన జనసేన పార్టీ సోషల్ మీడియాని ఆయుధంగా చేసుకొని ముందుకు పోతుంది. జనసేన పార్టీ గ్రామస్థాయిలో కూడా చాలా బలోపేతంగా ఉంది. దానికి కారణం ప్రజా సమస్యలపై నిరంతరం జనసేన చేస్తున్న పోరాటాలే.

శతఘ్ని న్యూస్: 2024 లో ప్రజల తీర్పు ఎలా ఉండబోతోందని మీరు అనుకుంటున్నారు?

ఎస్.వి.బాబు: 2024 లో ప్రజల తీర్పు గతానికి భిన్నంగా ఉంటుంది. ప్రజల ఆలోచన విధానం మారింది. తమ అవసరాలను, ఆకాంక్షలను నెరవేర్చే నాయకుడు ఎవరో ప్రజలు తెలుసుకుంటున్నారు. కచ్చితంగా 2024 లో జనసేన పార్టీ అద్భుతమైన ఫలితాలను సాధిస్తుంది. 2024 తర్వాత ఈ రాష్ట్రం రాజకీయాలను సమూలంగా మార్చే శక్తిలాగా జనసేన పార్టీ ఆవిర్భవించినది.

కొనసాగింపు తదుపరి పేజీలో...

SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 23 జూలై 2022

శతఘ్ని న్యూస్: శతఘ్ని న్యూస్ గురించి మీ అభిప్రాయం చెప్పండి?

ఎస్.వి.బాబు: శతఘ్ని న్యూస్ సామాన్యుడి చేతిలో వజ్రాయుధం కానుంది. మీ పదునైన మాటలతో ప్రజల ఆలోచన విధానాన్ని మెరుగైన సమాజం వైపు నడిపించే విధంగా ఉంటుంది. నిజాయితీ వైపే మా ప్రయాణం అన్నట్లుంటుంది మీ పత్రిక విధానం. రాబోయే రోజుల్లో ప్రజల సమస్యలకు నిలువుటద్దంలా మారి, నాయకులకు, అధికారులకు దిక్సూచి కావాలి. ప్రజా సమస్యలను నిరంతరం ప్రసారం చేసే శతఘ్ని న్యూస్ యాజమాన్యానికి మా నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు.

శతఘ్ని న్యూస్: పాఠకులకు మరియు ప్రజలకు మీరిచ్చే సందేశం ?

ఎస్.వి.బాబు: శతఘ్ని న్యూస్ పాఠకులకు మరియు ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు నా నమస్కారం. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ చాలా క్లిష్ట పరిస్థితులు ఉంది. సమర్థవంతమైన నాయకుడు, నిస్వార్థమైన నాయకుడు ఇప్పుడున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ కు ఎంత అవసరం. విజ్ఞులైన ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఆలోచించవలసింది ఒకటే. మన భావితరాల బంగారు భవిష్యత్తు కోసం పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని సమర్థించండి. తద్వారా ఈ రాష్ట్ర భవిష్యత్తుతో పాటు, ఆంధ్రప్రదేశ్ ని అభివృద్ధిలో పాదములో నడిపించగల సత్తా ఉన్న నాయకుడు పవన్ కళ్యాణ్ మాత్రమే. నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కల్పించాలన్న, రాష్ట్ర అభివృద్ధి కోసం పెట్టుబడులు రావాలన్నా, నీతి నిజాయితీ గల నాయకత్వం చాలా అవసరం. పవన్ కళ్యాణ్ గారిని ఓటేసి మీరు ఆశీర్వదిస్తే మన ఆకాంక్షలను వందకు వంద శాతం నెరవేర్చగల సమర్థవంతమైన నాయకత్వం పవన్ కళ్యాణ్ గారిలో ఉంది. రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరూ పవన్ కళ్యాణ్ గారి నాయకత్వాన్ని సమర్థించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శతఘ్ని న్యూస్ అడగగానే మీ విలువైన సమయాన్ని మాకు కేటాయించి మేము అడిగిన ప్రశ్నలకు ఎంతో ఓపికగా సమాధానం చెప్పిన మీకు శతఘ్ని న్యూస్ టీం తరపున ధన్యవాదములు బాబు గారు. మరొకరితో జనసేనతో నా ప్రయాణంలో మళ్ళీ కలుద్దాం.